www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు

బుధవారం 11, సెప్టెంబర్ 2024 పేజీలు: 04



# ఐలమ్మ పోరాట స్ఫూర్తితో దొరల పాలన అంతం

## - పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



- ఐలమ్మ భవన నిర్మాణానికి ఎకరం స్థలం కేటాయింపు
- ఐలమ్మ పుట్టిన గడ్డకు ఎమ్మెల్యే కావడం ఆనందంగా ఉంది
- కాంగ్రెస్ అంటేనే ప్రజా ప్రభుత్వం: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
- మహిళా శక్తి చాకలి ఐలమ్మ..:
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి
- పోరాటాల గడ్డ పాలకుర్తిలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి

పాలకుర్తి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు సెప్టెంబర్ 10

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాటం చేసిన చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో తెలంగాణతో పాటు పాలకుర్తిలో దొరల పాలనను పాలకుర్తి ప్రజలు తిరుగుబాటు చేసి అంతం చేశారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన వర్ధంతి కార్యక్రమం సందర్భంగా మంగళవారం పాలకుర్తి ఐలమ్మ సెంటర్లో ఐలమ్మ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి మిగతా 2లో..



# మృతుడు గుండాల చిన్న నరసయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-సెప్టెంబర్ 10:

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల చిన్న నర్సయ్య ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరద నీటిలో పడి మృతి చెందారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారపు మిగతా 2లో..

# దళిత జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తొలి ప్రాధాన్యత ఇవ్వాలి



## దళిత జర్నలిస్టు చైతన్య సదస్సు కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్-సెప్టెంబర్ 10:

ఈ నెల 27న రవీంద్రభారతిలో జరిగే దళిత జర్నలిస్టుల చైతన్య సభను ప్రతి దళిత జర్నలిస్టు హాజరై విజయవంతం చేయాలని, దళిత జర్నలిస్ట్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రాజు తెలిపారు. మంగళవారం నాడు బోయినపల్లిలోని మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, అరుంధతి హాస్పటల్ చైర్మన్, మల్కాజ్ గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా, దళిత జర్నలిస్ట్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి మీసాల ఎల్లేష్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టు ఫోరం గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి ముత్యపాగా శ్రీశైలం, కార్యవర్గ సభ్యులు రాయుడు, రఘురాజు, ప్రవీణ్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ఐలమ్మ పోరాట స్ఫూర్తితో దొరల పాలన అంతం



(మొదటిపేజీ తరువాయి..)

మోకు కనకా రెడ్డితో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ప్రదర్శించిన వీర తెలంగాణ వీధి నాటికను కళ్ళకు అద్దినట్టుగా కళాకారులు ప్రదర్శించడంతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ భూ పోరాటం మరువలేని దన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి, జయంతి లను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. గడీల పాలనను అంతమొందించడంలో పాలకుర్తి ప్రజల్లో చైతన్యం ఉందని, అదే స్ఫూర్తితో దొరల పాలనను అంతమొందించారని తెలిపారు. కళాకారులందరికీ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఐలమ్మ వర్ధంతి, జయంతి వేడుకలను నిర్వహించేందుకు ప్రభుత్వం 15 లక్షలు కేటాయించిందని తెలిపారు. ఐలమ్మ పేరున భవనం నిర్మించేందుకు ఒక ఎకరం స్థలాన్ని కేటాయించామని తెలిపారు. ఐలమ్మ పుట్టిన గడ్డకు ఎమ్మెల్యే కావడం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ అంటేనే ప్రజా ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పాలకుర్తి నియోజకవర్గం వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. ఐలమ్మ భూ పోరాట స్ఫూర్తితో పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులను పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని అన్నారు. గత పది ఏళ్లలో పాలకుర్తి నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు.

**మహిళ శక్తి చాకలి ఐలమ్మ..: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి**

ప్రజలను చైతన్యం చేసి దొరల ఆగడాలను ఎదిరించి తిరుగుబాటు చేయడంలో చాకలి ఐలమ్మ మహిళ శక్తిగా ఎదిగిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు ప్రదర్శించిన వీర తెలంగాణ వీధి నాటికను తిలకించిన ఝాన్సీ రెడ్డి 1950లో ఉన్నామా 2024 లో ఉన్నామా అని ప్రశ్నించుకున్నారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలను కళ్ళకు కట్టినట్లుగా కళాకారులు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. పాలకుర్తి కి పోరాటాల గడ్డ అని పేరు ఉందని తెలిపారు. దొర గడీల పాలనను బద్దలు కొట్టిన వీరనారి చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. ఐలమ్మ పోరాట, ఆశయ స్ఫూర్తితో పాలకుర్తి ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని తెలిపారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఐలమ్మ పోరాట స్ఫూర్తితో ముందుకు సాధ్యమని, విజయం సాధించామని అన్నారు. అమెరికా నుండి పాలకుర్తి ప్రజలకు సేవ చేసి పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకే పాలకుర్తికి వచ్చామని ఝాన్సీ రెడ్డి తెలిపారు.



## మృతుడు గుండాల చిన్న నరసయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

(మొదటిపేజీ తరువాయి..)

ఐదు లక్షల రూపాయల చెక్కును మృతుడు నరసయ్య నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. అంతే కాకుండా పంట నష్టం తో పాటు పశువులు చనిపోయిన రైతులకు నష్టపరిహారం అందించడమే కాకుండా, వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన బాధితులకు ప్రతి ఒక్క రికి ఇండ్లను కేటాయించి అండగా నిలిచి ప్రభుత్వం ఆ దుకుంటుందన్నారు. బాధితులు ఎవరు అధైర్పడవద్దని ప్రతిక్షణం బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వ యం త్రాంగం సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళంపల్లి రామ చంద్రయ్య, మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య, మాజీ మండల అధ్యక్షులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మెరుగు మల్లేశం గౌడ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మొగుళ్ల లింగ న్న గౌడ్, నాయకులు తొలుపునూరి వెంకన్న, గండి మల్ల య్య, తునికి వెంకన్న, భాను హుస్సేన్, బొలగాని రమేష్, మద్దెల చిన్న సురేష్, గుండాల వెంకన్న, నాగార్జున, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా..

- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్)-సెప్టెంబర్ 10:

బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మండలంలోని హరిపిరాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ తల్లి సుంచు సోమక్క అనారోగ్యంతో మంగళవారం తెల్లవారుజామున మృతి చెందడంతో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సందర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మృతురాలు సోమక్క మొదటి నుండి గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి మృతి చెందడం తీరనిలోటన్నారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన కుటుంబాలను కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉండి ప్రభుత్వం తరపున వచ్చే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య,హనుమాండ్ల నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,మెరుగు మల్లేశం గౌడ్, చెవిటి సధాకర్, మున్సిపల్ కౌన్సిలర్ భూసాని రాము, గ్రామ పార్టీ అధ్యక్షుడు తోట అశోక్, నాయకులు ధరావత్ సోమన్న, రావుల కిషన్ రెడ్డి, వల్లపు మల్లయ్య,నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## చదివింది పది.. చేసేది ఎంబిబిఎస్ వైద్యం

నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:

నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ క్లినిక్ నడుపుతున్న నకిలీ వైద్యని ఎస్ఓటి పోలీసులు అరెస్ట్ చేశారు. ఉప్పల్ అన్న పూర్ణ కాల నీలో మణికంఠ పాలీ క్లినిక్ నడుపుతున్న చౌటుప్పల్ లింగోజిగూడెం గ్రామానికి చెందిన కొయ్యలగూడెం బిక్ష పతి ల్యాబ్ టెక్నీషియన్‌గా కోర్సు చేశా డు. అయితే ఎంబిబిఎస్ డాక్టర్ పేరుతో పర్మిషన్ తీసుకొని గత ఐదేళ్లుగా అన్నపూ ర్ణ కాలనీలో అతడు వైద్యం చేస్తుండడం పై సమాచారం అందడంతో ఎస్ఓటి పోలీ సులు క్లినిక్‌లో తనిఖీలు నిర్వహించారు. అతడు చదివింది పది...చేసేది ఎంబీబీఎస్ డాక్టర్ వైద్యం. ప్రజల జీవితాలతో చెలగా టం ఆడుతు ఎంబిబిఎస్ డాక్టర్‌గా చలామ ణి అవుతున్న నకిలీ వైద్యుడు బిక్షపతిని అదుపులోకి తీసుకొని, కేసు దర్యాప్తు నిమిత్తం ఉప్పల్ పోలీసులకు అప్పగించారు.

## విద్యార్థుల చేతి కంకణాలను తొలగించిన సిద్ధార్థ స్కూల్ యజమాన్యం

(నేటి ఫోకస్ న్యూస్) మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి/ సెప్టెంబర్10:

మెదక్ పట్టణంలోని స్థానిక సిద్దార్థ స్కూల్ యాజమా న్యం తమ స్కూల్‌లో పిల్లలు తమ చేతికి వినాయక చవి తికి సందర్భంగా కట్టుకున్న కంకణాలను ధరించి రావడం తో వారిని గుర్తించి పి.ఈ.టి లతో చెప్పి బలవంతంగా అన్ని తరగతి పిల్లల చేతికి ఉన్న కంకనలు తొలగించడం జరిగింది. కొంతమంది పిల్లలు సార్ ఇది మా ఇంట్లో వినాయకుడు ఉన్నాడు 11 రోజుల వరకు తీయకూడదు అని చూపిన వినకుండా కత్తిరించారని తమ తల్లితండ్రుల దగ్గర వాపోయారు. విషయం తెలుసుకున్న కొందరు తల్లితండ్రులు %ఖఎజజూ% కార్యకర్తలకు చెప్పగా నేడు (10-09-2024)వారు సిద్దార్థ మోడల్ హై స్కూల్ వెళ్లి సదరు స్కూల్ క్యారెస్పాన్డెంట్ ని నిలదీయగా మా స్కూల్ లో ఇలాంటివి సమర్థించము అని సమాధానం ఇచ్చారు. అందుకు కార్యకర్తలు మరి తేదీ:04/09/2024 న తెలం గాణా విద్యాశాఖ డైరెక్టర్ వి.నర్సింహ రెడ్డి అన్ని విద్య సం స్థలకు సర్క్యులర్ జారీచేశారు "రాఖీలు, మెహేంది బొట్టు మొదలగు వాటిని ధరించి వచ్చినా విద్యార్థులపైన స్కూల్ యాజమాన్యాలు కార్పోరల్ పనిష్మెంట్స్ ఇస్తున్నారు అని తమ దృష్టికి వచ్చిందని. మళ్ళీ ఇలాంటి పనిష్మెంట్స్ పేరిట విద్యార్థులను వేధిస్తే ఆర్.టి.ఈ యాక్ట్ 2009 - సెక్షన్ 17 ప్రకారం చర్యలు తప్పవని చెబుతూ ఒక సర్కుల ర్ జారీ చేసింది" అని తెలిపి, ఆ సర్క్యులర్ ని చూపించగా, మాకు అలాటిది ఏది రాలేదు అని స్కూల్ యాజమాన్యం సమాధానం ఇచ్చారు. ఆ సర్కులర్ కాపీని కరెస్పాన్డెంట్ కి చూపించగా నాకు చదువు రాదు, నాలుగు డబ్బులు




ఉన్నాయి కాబట్టి స్కూల్స్ నడుపుతున్న అదేదో మీరే చదవండి అని నిర్లక్షయంగా సమాధానం ఇచ్చారు అని కార్యకర్తలు తెలిపారు. ఆ సర్క్యులర్‌ని నోటీస్ బోర్డ్ పైన పెట్టాలని కోరగా నిరాకరించారని. ఇలాంటివి మళ్ళీ పున రుతం కాకుండా చూడాలని కోరినట్టు కార్యకర్తలు (శ్రీని వాస్ గౌడ్, శశి, వడ్ల ఉదయ్ మరియు తదితరులు) తెలి పారు. అటు యాజమాన్యం ఈ ఘటనపై ఏ రకంగాను స్పందించలేదుని తెలిపారు. మరో వైపు కొంతమంది తల్లితండ్రులు తమ పిల్లలకు మంచి సంస్కృతి సంప్రదయా లతో పాటు మంచి విద్య నేర్పించాలి అని తపత్రయప డుతూ వేలకు వేలు పోసి స్కూల్ లకు పంపితే అక్కడ తమ పిల్లలను ఇలా అవమానాలకు గురి చేసి సంస్కృతి సం ప్రదాయంగా ఉంటే బాగుపడము కావచ్చు? అనే లాగా వారిపట్ల ప్రవర్తించి చిన్నతనంలోనే నాస్తికులుగా, సంస్క రా, సంస్కృతి, సంప్రదాయ హీనులుగా తయారుఅయ్యేట ట్లు చేస్తున్నారు అని వాపోతున్నారు.



# టాటా ఏసీ బైక్ డీ.. ఒకరు మృతి

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు సెప్టెంబర్ 10



పెద్దవంగర మండలం ఉప్పరగుడెం గ్రామం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాం సాంబి నాన్న పెద్దవంగర నుండి ఉప్పరగూడెం వస్తున్న మార్గం మధ్యలో టాటా ఏసీ మరియు బైక్ గుద్దుకున్న శ్రీ రాం వెంకన్నను హాస్పిటల్ కు తీసుకొని వెళుతున్న తరణం లో మార్గం మధ్యలో చనిపోయారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

# సుప్రీత హాస్పిటల్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)సెప్టెంబర్ 10





గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా మంగళవారం పట్టణ కేంద్రంలోని టీచర్ కాలనీ ఎదురుగా ఉన్న సుప్రీత హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద సుప్రీత హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎన్.వెంకన్న నాయక్, డాక్టర్ కె.సుప్రీత ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ మహా అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదానం గొప్ప మహాదానమని అన్నారు.తాము ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద సుమారు 1000 మందికిపైగా మహా అన్నదానం చేయడం సంతోషంగా ఉందన్నారు.గణపతుని నవరాత్రుల ఉత్సాహంలో భాగంగా అన్నదానం చేసే అదృష్టం తమకు దక్కడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ టీచర్స్ క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్

పెద్ద వంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు సెప్టెంబర్ 10



మండల పరిధిలోని వద్దే కొత్తపెల్లి జడ్పీఎస్ఎస్ పాఠశాలలో వరల్డ్ సూసైడ్ ప్రివెన్షన్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్ కార్యక్రమాన్ని నిర్వహించి మంగళవారం ఆ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ టీచర్స్ అధ్యక్షులు ప్రభుత్వ ఉత్తమ అవార్డు గ్రహీత ప్రభుత్వ ఉపాధ్యాయులు చింతల సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమస్యలపై పోరాడాలే తప్ప ఆందోళనకు గురై ఆత్మహత్యలు చేసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని ఫెయిల్యూర్ ఇస్ ద హై వే టు సక్సెస్ అని అబ్రహం లింకన్ 40సార్లకు పైగా ఫెయిల్ అయి చివరకు విజయం సాధించారని అన్నారు. అంతేకాకుండా సమస్యను ఎదుర్కొనేందుకు మనోధైర్యం ఉన్నప్పుడే మనిషికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన రాదని, సమస్య ఈరోజు కాకపోతే రేపైనా పరిష్కరించుకోవచ్చని క్షణికావేశం లో నిర్ణయాలు తీసుకోవడం సరికాదని అన్నారు. ఆత్మహత్యల నివారణ మార్గాల గురించి వాటి వల్ల కలిగే దుష్ఫలితాలు, సమస్య పరిష్కార మార్గాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషవల్లి, మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి



## నియోజకవర్గంలోని పలు వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 10:

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకోని కంటోన్మెంట్ లోని వివిధ గణేష్ మండపాల వద్ద జరిగిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ మహారాజ్ ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ తెలిపారు. అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని తానే స్వయంగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా



శ్రీగణేష్ మాట్లాడుతూ... భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బల్వంత్ రెడ్డి, అరుణ్ యాదవ్, బద్రినాథ్ యాదవ్, సంతోష్ యాదవ్, నగేష్ యాదవ్, సదానంద్ గౌడ్, తేజ్ పాల్, కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# దోమల నుండి మమ్ముల్ని కాపాడండి బాబోయ్

## ఉప్పరగూడెం రజక కాలినివాసులు ఆవేదన

## ఊర్లో హెల్త్ క్యాంపులు పెట్టినఏం లాభం

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు సెప్టెంబర్ 10

పెద్దవంగర మండలం ఉప్పరగూడెం గ్రామంలో రజక కాలనీలో రోడ్లు చిన్న పెద్ద వర్షాలకు రోడ్లు మొత్తం నీరు నిలవడం వలన దోమలు ఎక్కువగా ఉండి డెంగు మలేరియా టైఫాయిడ్ విశ జ్వరాలు బారిన ప్రజలు పడుతున్నారు ఇలాంటి రోడ్లను వెంటనే మరమ్మతులు చేయించి ప్రజలను కాపాడవలసిందిగా రజకులు వేడుకుంటున్నారు. తమ బతుకులు మాత్రం నేటికీ బురదలోనే మగ్గుతున్నాయని ఉప్పరగూడెం గ్రామ రజకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, తాతల, ముత్తాతలు, తండ్రుల నుండి ఇక్కడే నివసిస్తున్న మమ్మల్ని ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించు కోవడంలేదని రజక కాలినవాసులు ఆరోపిస్తున్నారు.

# పటాన్చెరు నియోజకవర్గం బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభించిన జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) సెప్టెంబర్ : 10



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రివర్యులు గౌరవనీయులు జి.కిషన్ రెడ్డి పిలుపుమేరకు సంగారెడ్డి జిల్లా రథసారధి శ్రీమతి గోదావరి అంజిరెడ్డి లి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా పటాన్చెరువు నియోజకవర్గం సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా మెంబర్షిప్ ప్రబారి ఇంచార్జ్ భాశ్వ లక్ష్మి నర్సయ్యా విచ్చేసీనారు. ఈకార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు అంజిరెడ్డి మరియు ఎడ్ల రమేష్, కన్వీనర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కోల్కూరు రాజశేఖర్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా, బిజెపి సీనియర్ నాయకులు నర్సింగరావు , రాష్ట్ర జిల్లా నాయకులు పదాధికారులు, అసెంబ్లీ పార్లమెంట్, కన్వీనర్లు, కో -కన్వీనర్లు, మండల మరియు మున్సిపాలిటీ అధ్యక్షులు శక్తి కేంద్రం ఇన్చార్జులు ,బూత్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు

# దొరల గడిల పాలన ను బద్దలు కొట్టిన ధీర వనిత చాకలి ఐలమ్మ


## పోరాటానికి నిలువుటద్దం చాకలి ఐలమ్మ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ , ఉప్పల్:

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక.. మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తి దాయకమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.కుషాయిగూడ దోభీ ఘాట్ మరియు %జుజ×ూ% చౌరస్తా వద్ద ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కేసీఆర్



ప్రభుత్వం చాకలి ఐలమ్మ త్యాగాలకు గుర్తుగా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించింది.భావితరాలకు చాకలి ఐలమ్మ చరిత్ర తెలిపే విధంగా పాఠ్యాంశంగా పెట్టి గౌరవించింది అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్, జెర్రిపోతుల ప్రభుదాస్, శిరీష సోమశేఖర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , %దీ=ూ% పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, %దీ=ూ% పార్టీ నాయకులు ,కార్యకర్తలు రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ పోరాటం చిరస్మరణీయం

### భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ఎంతో పోరాటం చేశారు. 39వ వర్ధంతి సందర్భంగా నేతలు హాజరై నివాళులర్పించారు.

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 10:



భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం, విరోచిత పోరాటం చేసిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మూడవ వార్డు దోబీ ఘాటులో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలకు ఎమ్మెల్యే శ్రీ గణేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్, టి.ఎమ్మార్పీఎస్ నాయకులు ఇటుక గోపి, కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ, కుల సంఘాల నేతలు తదితరులు హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... తొలితరం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పోరాటం చిరస్మరణీయమని, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాటస్ఫూర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని ఆమె చేసిన పోరాట పట్టిమను మరోసారి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముప్పిడి మధుకర్, బల్వంత్ రెడ్డి, బద్రీనాథ్ యాదవ్, పనస సంతోష్, దేవులపల్లి శ్రీనివాస్, నాగేష్ యాదవ్, తేజ్ పాల్, సంతోష్ యాదవ్, సదానంద్ గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు కంపెల్లి శ్రీకాంత్, నాగరాజు, రజక సంఘం నేతలు తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# కంభాలపల్లి గ్రామంలో పోస్టాఫీస్ ప్రారంభం



ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆంజనేయ చారీ ( సదాశివపేట్) సెప్టెంబర్ :10



ఇటీవల కంభాలపల్లి గ్రామానికి మంజూరు అయిన పోస్టాఫీస్ జిల్లా సూపరిండెంట్ మురళి కుమార్ గారు ప్రారంబించినారు.. నేటి నుండి పోస్టాఫీస్ సేవలు గ్రామంలో ప్రారంభం అవుతాయని, ఇది నందికంది పోస్టాఫీస్ కు కంభాలపల్లి బ్రాంచ్ పోస్టాఫీస్ గా ఉంటుందని, కంభాలపల్లి మరియు రేజింతల్ గ్రామాల ప్రజలు పోస్టాఫీస్ సేవలను సద్వివియోగం చేసుకోవాలని, గ్రామంలో పోస్టాఫీస్ నెలకొల్పడం కోసం తాజా మాజీ సర్పంచ్ శ్రీహరి గారు చాల కృషి చేసారు అని తెలిపారు..

తాజా మాజీ సర్పంచ్ శ్రీహరి మాట్లాడుతూ గ్రామానికి పోస్టాఫీస్ రావడం అంటే దేశ స్థాయిలో గ్రామానికి గుర్తింపు తేవడమని, మన రెండు గ్రామాల ప్రజలు సేవలను వినియోగించుకోవాలని కోరినారు.. ఇట్టి కార్యక్రమంలో రిజనల్ ఇన్స్పెక్టర్ సావిత్రి గారు, ఐబిఎమ్ వెంకటేశ్వర్లు గారు, బిపిఎం ఆశోక్ గారు, రాజేందర్ రెడ్డి గారు, కంభాలపల్లి మరియు రేజింతల్ గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామల పెద్దలు, మహిళలు, యువకులు,తదితరులు పాల్గోన్నారు..

# విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మర్రి

## జంపన్న ప్రతాప్ ఆధ్వర్యంలో గత 29 సంవత్సరాలుగా గణనాధుడి నవరాత్రి వేడుకలు

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 10:

న్యూ బోయినపల్లి ప్రభుత్వ పాఠశాల సమీపంలోని విద్యా గణపతి ఆలయం ఆవరణలో రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర మండపాన్ని, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఆల్ ఇండియా అగర్వాల్ సమాజ్ అధ్యక్షుడు సుభాష్ అగర్వాల్ లు సందర్శించారు. మండపంలో



ప్రతిష్ఠించిన వినాయకుడిని దర్శించుకొని పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ నేతృత్వంలో గత 29 ఏళ్లుగా గణపతి మండపం ఏర్పాటు చేసి నవరాత్రులు ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమని ప్రతి సంవత్సరం మండపాన్ని సందర్శించి పూజలు చేస్తామని అన్నారు. సుభాష్ అగర్వాల్ మాట్లాడుతూ... బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్ ఆధ్వర్యంలో నవరాత్రి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమని, ఐదు కిలోల వెండి కిరీటం, కిలో బంగారం నగ ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయని అన్నారు.

**వివిధ వినాయక మండపాలలను సందర్శించిన జంపన్న ప్రతాప్.**



న్యూ బోయిన్ పల్లిలోని మహేందర్, సోషల్ వర్కర్ రామారావు ల ఆహ్వానం మేరకు, వివిధ వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన జంపన్న ప్రతాప్ ను మండప నిర్వాహకులు, మహేందర్, రామారావు లు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాము గౌడ్, జంపన్న రవీందర్, సాయిబాబా యాదవ్, తదితరులు పాల్గొన్నారు.